ఆకాశవాణి హైదరాబాద్ కేంద్ర

ప్రాంతీయ వార్త విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ -25-07-2025 సమయం 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. బీసీ రిజర్వేషన్ల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందని, ఈ అంశంపై ప్రభుత్వానికి స్పష్టమైన అవగాహన లేదని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విమర్శించారు.
2. ఉప రాష్ట్ర పతి ఎన్నికకు రిట్నర్నింగ్ అధికారిగా కేంద్ర ఎన్నికల కమిషన్ రాజ్యసభ ఉన్నత కార్యదర్శిని నియమించింది.
3. హైదరాబాద్ సచివాలయంలో ఈ రోజు సాయంత్రం జరగాల్సిన రాష్ట్ర మంత్రి మండలి సమావేశం ఈనెల 28వ తేదీకి వాయిదా వేశారు.
4. రాష్ట్రవాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. ఈ రోజు, రేపు పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ పసుపు రంగు హెచ్చరిక జారీ చేసింది.

-----------------------

**కిషస్ రెడ్డి**

బీసీ రిజర్వేషన్ల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి విమర్శించారు. ఎన్నికల సమయంలో కామారెడ్డిలో ఇచ్చిన బీసీ డిక్లరేషన్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లు అవుతున్నా ఇప్పటికీ స్పష్టమైన అవగాహన లేదని ఆరోపించారు. అప్పట్లో 42 శాతం అని చెప్పి, ఇప్పుడు కేవలం 32 శాతమే ప్రకటించడం బీసీలకు అన్యాయం చేయడమేనని పేర్కొన్నారు. గతంలో రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా

ఉన్నప్పుడు బీసీ 'ఈ' కేటగిరీ కింద ఇచ్చిన 4 శాతం రిజర్వేషన్లు రాజ్యాంగ వ్యతిరేకమని హైకోర్టు తీర్పు ఇచ్చిందని గుర్తు చేశారు. అయినప్పటికీ సుప్రీంకోర్టు నుంచి స్టే తెచ్చుకొని వాటిని కొనసాగిస్తున్నారని అన్నారు.

**డెస్క్**

------------------------

**ECI APPOINTS RO VC ELECTIONS**

ఉపరాష్ట్రపతి ఎన్నికకు రిటర్నింగ్ అధికారిక రాజ్యసభ ఉన్నత కార్యదర్శిని నియమిస్తూ ఎన్నికల కమిషన్ ఆదేశాలు జారీ చేసింది. న్యాయ మంత్రిత్వ శాఖతో సంప్రదించి ఎన్నికల కమిషన్ రాజ్యసభ సచివాలయం సంయుక్త కార్యదర్శిని రాజ్యసభ సచివాలయం డైరెక్టర్ ను సహాయక రిటర్నింగ్ అధికారులుగా నియమించింది. భారత రాజ్యాంగం ప్రకారం 324 అధికరణం ప్రకారం ఉపరాష్ట్రపతి పదవికి ఎన్నికల కమిషన్ ఎన్నికల నిర్వహించనుంది. 1974 రాష్ట్రపతి ఉప రాష్ట్రపతి ఎన్నికల నిబంధనలు 1952 రాష్ట్రపతి ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో సెక్షన్ 3 కింద ఎన్నికల కమిషన్ కేంద్ర ప్రభుత్వాన్ని సంప్రదించి రిటర్నింగ్ అధికారి నియమిస్తుంది.

**NSD**

------------------------------

మంత్రి మండలి సమావేశం

హైదరాబాద్ లోని బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన ఈ రోజు జరగాల్సిన రాష్ట్ర మంత్రిమండలి సమావేశం సోమవారానికి వాయిదా వేశారు. కాంగ్రెస్ పార్టీ ఓబీసీ నేతల పాల్గొనేందుకు మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, వాకిటి శ్రీహరి ఢిల్లీలోనే ఉన్నారు. వీరితో పాటు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి కూడా ఢిల్లీ పర్యటనలో ఉండటంతో మంత్రి మండలి సమావేశం వాయిదా వేయాలని నిర్ణయించినట్టు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి.

**(డెస్క్)**

-------------------------

హైదరాబాద్-వంతెన

హైదరాబాద్‌లో మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్లో భాగంగా మీర్ ఆలం ట్యాంక్ మీదుగా ఐకానిక్ వంతెన నిర్మాణానికి 430 కోట్ల రూపాయలతో పరిపాలనాపరమైన అనుమతులు మంజూరయ్యాయి. బెంగళూరు జాతీయ రహదారిలోని శాస్త్రిపురం నుంచి చింతల్‌మెట్ రోడ్డును కలుపుతూ EPC పద్ధతిలో ఈ వంతెనను నిర్మిస్తారు. ఇది ట్రాఫిక్ రద్దీని తగ్గించడంతో పాటు, నగరానికి మరో పర్యాటక ఆకర్షణగా నిలుస్తుందని అధికారులు చెబుతున్నారు.

**(డెస్క్)**

----------------------

జన్నారం మండల బంద్...

మంచిర్యాల జిల్లా లోని కవ్వాల్ టైగర్ జోన్ పరిధిలో ఆంక్షలు సడలించి జన్నారం కు భారీ వాహనాల రాకపోకలకు అనుమతించాలని కోరుతూ జన్నారం మండలం లో అఖిల పక్షం పార్టీలు JAC గా ఏర్పడి ఈ రోజు బంద్ నిర్వహిస్తున్నారు. దీనితో మండలం లోని అన్ని వర్గాల ప్రజలు వ్యాపార, ణిజ్య సముదాయాలు అటో, లారీ యూనియన్ లు స్వచ్ఛందంగా బంద్ లో పాల్గొనాయి. ఈ సందర్భంగా JAC కన్వీనర్ భూమాచారి మాట్లాడుతూ టైగర్ జోన్ పేరిట జన్నారం మండలం మీదుగ భారీ వాహనాల రాకపోకలు నిలిపివేయడం తో ఇక్కడ అభివృద్ధి కుంటుపడిందన్నారు...

**PTC -MNCL**

-------------------------

వర్షాలు-స్టేట్ లీడ్

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో హైదరాబాద్‌తో సహా రాష్ట్రవ్యాప్తంగా విస్తారంగా కురుస్తున్న వర్షాలకు రోజు కూలీ పనులకు తీవ్ర ఆటంకం ఏర్పడింది. గ్రామీణ

ప్రాంతాల్లో వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలోని కౌటాలలో నిన్న అత్యధికంగా 6.5 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది.

**(డెస్క్)**

----------------------

**వాతావరణం**

రాష్ట్రంలో నేడు, రేపు పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఆదిలాబాద్, కొమరంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, వరంగల్, హనుమకొండ, జనగామ, మెదక్, కామారెడ్డి జిల్లాలకు పసుపు రంగు హెచ్చరిక జారీ చేసింది. మిగతా అన్ని జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, గంటకు 30-40 కిలోమీటర్ల వేగంతో కూడిన ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.

**(డెస్క్)**

---------------------

ములుగు జిల్లా వర్షాలు

గత మూడు రోజులుగా ములుగు జిల్లాలో కురిసిన భారీ వర్షాలకు వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి.పంట పొలాలు నీట మునిగాయి. ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా కురిసిన భారీ వర్షాలు ములుగు జిల్లాలో అత్యధికంగా వర్షపాతం నమోదయింది. కాగా నిన్నటి నుండి ఒక మోస్తారుగా జిల్లాలో వర్షాలు పడుతున్నాయి. జిల్లా వ్యాప్తంగా నిన్నటి నుండి ఈరోజు ఉదయం వరకు 22.9 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది.

**PTC-Mulugu**

-------------------------

మంచిర్యాల జిల్లా వర్షపాతం...

మంచిర్యాల జిల్లాలో ఎడతెరిపి లేని వర్షాలతో శ్రీరాంపూర్ ఓపెన్ కాస్టులో బొగ్గు ఉత్పత్తి నిలిచిపోయింది. క్వారీలో మైనింగ్ పనులు పూర్తిగా ఆగిపోయాయి. రెండు రోజుల్లో సుమారు 20 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తికి విఘాతం కలిగిందనీ సింగరేణి అధికారులు అంచనా వేస్తున్నారు.1.6 లక్షల క్యూబిక్ మీటర్ల మట్టి వెలికితీత పనులు నిలిచిపోయాయనీ వారు తెలిపారు.. జిల్లాలో నిన్నటి నుండి ఈ ఉదయం 8 గంటల వరకు 23.6 మిల్లీమీటర్ల సగటు వర్షపాతం నమోదైందనీ వాతావరణ శాఖ తెలిపింది...

**PTC -MNCL**

-----------------------------

**భద్రాద్రి వర్షాలపై కలెక్టర్ సమీక్ష**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సూచించారు. వరదలు వచ్చే అవకాశం ఉన్న ప్రాంతాల ప్రజలను ముందస్తుగా హెచ్చరించాలని అధికారులను ఆదేశించారు. అత్యవసర సహాయం కోసం ప్రజలు 08744-241950 నెంబర్‌ను సంప్రదించాలని కలెక్టర్ తెలిపారు.

**(బైట్ కలెక్టర్ జితేష్ వి పాటిల్)**

**(పీటీసీ, భద్రాద్రి)**

-----------------------

**భద్రాద్రి-గోదావరి నది**

కాగా జిల్లాలోని భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం క్రమంగా పెరుగుతూ ప్రస్తుతం 21.7 అడుగులకు చేరుకుంది. సుమారు 2 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. మరోవైపు కిన్నెరసాని నీటిమట్టం కూడా 404 అడుగులకు పెరిగింది. కాగా డ్యాం పూర్తి స్థాయి నీటిమట్టం 407 అడుగులుగా ఉంది.

**(PTC-B.KGM )**

---------------------------

**నల్లగొండ-వర్షాలు**

నల్లగొండ జిల్లాలో రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి, చెరువులు, కుంటలు నిండాయి. ఇది పంటలకు మేలు చేసినప్పటికీ, వరదల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. ముఖ్యంగా, హైదరాబాద్ వర్షాల కారణంగా మూసీ ప్రాజెక్టుకు భారీగా వరద వస్తోంది. దీంతో ఎగువ, దిగువ మూసీ పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండి, సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాలని కలెక్టర్ ఆదేశించారు.

**(పీటీసీ, నల్లగొండ)**

-------------------------

**రాజన్న సిరిసిల్ల జిల్లా**

రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా విస్తారంగా వర్షం కురిసింది. అత్యధికంగా చందుర్తి మండలంలో 50. 6 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది.. జిల్లాలోని మిడ్ మానేరు ప్రాజెక్టులోకి మానేరు, మూల వాగుల నుంచి 573 క్యూసెక్కుల నీళ్లు చేరుతున్నా యి. ప్రాజెక్టులో ప్రస్తుతం 27.55 టీఎంసీలకుగాను 6.88 టీఎంసీలో నీళ్లు నిల్వ ఉన్నాయి. అన్నపూర్ణ ప్రాజెక్టులో 3.50 టీఎంసీలకు గాను 1.23 టీఎం సీలు నిలువు ఉండగా 80 క్యూసెక్కుల వరదనీరు చేరుతుంది. ఎగువ మానేరు ప్రాజెక్టులో 1482 ఫీట్లకు గాను 1469.75 ఫీట్ల నీళ్లు ఉన్నాయి.

**PTC -RS**

-----------------------

**ఆసిఫాబాద్-వర్షాలు**

ఆసిఫాబాద్ జిల్లాలో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా వాగులు పొంగిపొర్లుతున్నాయి. దీంతో చింతలమానపల్లి మండలం దింద, కెరమెరి మండలం అనార్‌పల్లి, లక్మాపూర్, సిర్పూర్ (టి) మండలం డోర్ పల్లి, బెజ్జూర్ మండలం కన్నెపల్లి గ్రామాలకు రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్ల పరిస్థితిని సమీక్షించి, బాధితులతో మాట్లాడారు.

**(పీటీసీ, ఆసిఫాబాద్)**

--------------------------

**జీహెచ్ఎంసీ-వర్షం**

గ్రేటర్ హైదరాబాద్‌లో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జీహెచ్ఎంసీ విజ్ఞప్తి చేసింది. ప్రజలు విద్యుత్ తీగలు, స్తంభాల నుంచి దూరంగా ఉండాలని, అవసరమైతే తప్ప బయటకు రావద్దని సూచించింది. అత్యవసర సహాయం కోసం, 040-21111111, 040-29555500, 9000113667 నంబర్లను సంప్రదించాలని జీహెచ్ఎంసీ అధికారులు తెలిపారు.

**(డెస్క్)**

---------------------

**రాజన్న సిరిసిల్ల జిల్లా**

వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి దర్శనానికి శ్రావణమాసం సందర్భంగా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ ఈవో రాధాబాయి తెలిపారు. శ్రావణ మాసం సందర్భంగా ఈరోజు నుంచి ఆగస్టు 23 వరకు పెద్దసంఖ్యలో వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.

**------------ BYTE EO రాధాబాయి ---------**

**PTC -RS**

----------------------------